# మరోసారి ఆశీర్వదించండి

## తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి


బషీరాబాద్, అక్టోబర్ 31 : మరొక్కసారి ఆశీర్వదిస్తే ఇంతకంటే ఎక్కువ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తానని తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. మంగళ వారం ప్రజా ఆశీర్వాదయాత్రలో భాగంగా మైల్వార్, కంసాన్‌పల్లి, ఎక్మాయి, మం తన్‌గౌడ్ తండా, మంతన్‌గౌడ్, కంసాన్‌పల్లితండా, ఇందర్‌చేడ్, నవాంధ్గి, గంగ్వార్, క్యాద్గీరా, జీవన్గి, బషీరాబాద్, తదితర గ్రామాల్లో పర్యటించారు. ముందుగా ఏకాం బరి రామలిం గేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తాండూరు నియోజక వర్గ ప్రజల మద్దతుతో బంపర్ మెజార్టీతో గెలుస్తున్నాని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యమని, ఇప్పటి వరకు ఎవరూ తేలేని నిధులు తెచ్చి రాష్ట్రంలోనే రికార్డు సృష్టించానని తెలిపారు. వేల కోట్ల నిధులతో తాం డూరు పట్టణంలో పాటు, ప్రతీ పల్లె రూపురేఖలు మార్చిన ఘనత తనకే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోరుతూ సంచలన మ్యాని ఫెస్టోను విడుదల చేశారని పేర్కొన్నారు. మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలను ప్రజలకు చదివి వివరించారు. తాండూరు కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయ్యిందని...అభ్యర్థి లేక ఎక్కడి నుంచో తీసుకొచ్చారన్నారు. ఇంత వరకు ఒక్క సేవా కార్యక్రమం చేయనోడు ఏ అభివృద్ధి చేస్తాడన్నారు. తాండూరులో ఎవ్వరికైనా ఆపదవస్తే మీ బిడ్డ రోహిత్‌రెడ్డి క్షణాల్లో ఆదుకుంటాడని...ఎప్పటికైనా ఇంటోడు ఇంటోడే బయటోడు బయటోడేనని గుర్తు పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరు ణం పురుషోత్తంరావు, పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్లు వెంకట్‌రాంరెడ్డి, అజయ్‌ప్రసాద్, నాయకులు శ్రీని వాస్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వడ్డే శ్రీనివాస్, మైల్వార్ శేఖర్ అయ్యా, ఖాలీద్ ఉన్నారు.



మైల్వార్ గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు



తాండూరు, అక్టోబర్ 31: అన్ని వర్గాల మద్దతుతో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి జయ కేతనం ఎగరవేయనున్నారని ఎమ్మెల్యే సతీమణి ఆర్తిరెడ్డి అన్నారు. మంగళవారం ఆమె తాండూరు పట్టణంలోని వైశ్య మహిళలతో సమావేశ మమ్యారు. తన భర్తకు మరోసారి పట్టం కట్టాలని అభ్యర్థించారు.



యాలాల, అక్టోబర్ 31: యాలాల మండలం భానాపూర్, అన్నసాగర్, పగిడ్యాల్, బాగాయిపల్లి గ్రామాలలో మంగళవారం తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మద్దతుగా వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదిని తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. |లంబాడీ సాంప్రదాయ దుస్తులను ధరించి ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, యువకులతో సమావేశాలు నిర్వహించి తన కుమారుడు ఎమ్మెల్యే పంజుగుల రోహిత్ రెడ్డి విజయానికి అలుపెరుగని కృషి చేయాలన్నారు.

### ప్రత్యేక తెలంగాణలోనే
## పల్లెల అభివృద్ధి

ధారూరు,అక్టోబర్ 31: తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక ప్రతి పల్లె అభివృద్ధి జరిగిందని ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆనంద్ పేర్కొన్నారు. మంగళ వారం మండల పరిధిలోని రాజాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ ఆగమయ్య, నాయకుడు లక్ష్మయ్య బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు వడ్ల నందు, పార్టీ మండల అధ్యక్షుడు రాజూ నాయక్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, రాజు గుప్తా, అంజయ్య, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు మద్దతివ్వాలి



సమావేశంలోమాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సోదరుడు రితీష్‌రెడ్డి

తాండూరు రూరల్, అక్టోబర్ 31: తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రోహిత్‌రెడ్డికి మైనార్టీలు మద్దతు ఇచ్చి, గెలిపించాలని ఎమ్మెల్యే సోదరుడు రితీస్‌రెడ్డి కోరారు. మంగళవారం తాండూరు మండలం, చంద్రవంచ మైనార్టీ సోదరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకు వచ్చిందన్నారు. తాండూరు అభ్యర్థి రోహిత్‌రెడ్డిని గెలిపించి, అసెంబ్లీకి పంపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉమాశంకర్ ముదిరాజ్, పలువురు మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి




గోవిందాపురంలో జరిగిన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

## వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

మోమిన్‌పేట, అక్టోబర్ 31: బీఆర్ఎస్ పాలనతోనే తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాంనాథ్ గుడుపల్లి, మల్లారెడ్డిగూడ, గోవిందాపురం, వెల్‌చాల్ గ్రామాల్లో మండల నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు . సీఎం కేసీఆర్ తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన పేద ప్రజలకు ఎంతో లబ్ధి చేకూ రుతున్నదని, రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచడం కేవలం కేసీఆర్ వల్లే సాధ్యమ న్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల్లో ప్రతి ఇంటికి తప్పకుండా ఏదో ఒక్కటి అందుతున్నదన్నారు. బీజేపీ కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు మోస పోవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా గెలిపిస్తే వికారాబాద్ ను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్, మండలాధ్యక్షుడు వెంకట్, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు నాయకులు భిక్షపతి, శ్రీరాములు, వీరేశం, సాయన్న, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# ఓటమి భయంతోనే కాంగ్రెస్ దాడులు

### ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం నీచమైన చర్య : బీఆర్ఎస్ నాయకులు

తాండూరు రూరల్, అక్టోబరు 31 : కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుంది.. ఓడిపోతామనే భయంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడులకు పాల్పడుతూ రక్త చరిత్ర సృష్టిస్తున్నారని తాండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉమాశంకర్ ముదిరాజ్, ఎల్మకన్నె పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొలేక దాడులకు తెగబడుతున్నారని, ఇలాంటి దాడులు మరోసారి పునరావృతం అవుతే సహించేదిలేదని హెచ్చరించారు. దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ వ్యక్తి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేయడం నీచమైన చర్యగా అభివర్ణించారు. రాష్ట్రంలో కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం పక్కా, తాండూరులో రోహిత్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమైందన్నారు. కొంత మంది తాండూరు మండల బీఆర్ఎస్ నాయకులు ఎంగిలిమెతులకు ఆశపడి, కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారని, వారికి రాబోయే రోజుల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని స్పష్టం చేశరు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ రాంలింగారెడ్డి, సర్పంచ్‌లు రాజప్ప, సాయిలు, కొత్లాపూర్ ఎల్లమ్మ దేవాలయం చైర్మన్ సందీప్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శేఖర్, మాజీ ఎంపీటీసీ వెంకటేశంగౌడ్, వీరేందర్ రెడ్డి, ఆర్‌సీ గౌడ్, మాజీ సర్పంచ్ యాదప్ప ముదిరాజ్, హసన్‌పటేల్, తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లోకి తండావాసులు



మర్పల్లి, అక్టోబర్ 31: తండాలను గ్రామ పంచా యతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని జడ్పీటీసీ మధుకర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పంచలింగాల్ తండా వాసులు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలు, అలాగే మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాలు నచ్చి ఇతర పార్టీల నుంచి జడ్పీటీసీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యాక్షుడు అశోక్, మాజీ ఎంపీటీసీ అంజయ్య, హరిసింగ్, పాండు నాయక్, నారాయణ, అఖిల్ పాల్గొన్నారు.

**IN THE COURT OF JUNIOR CIVIL JUDGE AT TANDUR**

**O.S. No. 218 of 2023**

Between:
Sangeetha and Another ...Plaintiffs
And
1. The Branch Manager, Bank of Baroda, Nehrugunj Branch, Tandur, Vikarabad District, T.S.
2. All the Concerned ...Defendants

TO
WHOMSOEVER IT MAY CONCERN

Whereas the plaintiffs filed suit for declaration of plaintiffs as legal heirs of deceased BESTA AKHILA D/O Late Raju R/o House No. 5-1-22/10A, Golla Cheruvu, Tandur, Vikarabad District and the same is posted to 10-11-2023 for appearance of persons to whom the matter relates and whomsoever it may concern to raise any objections, if any.
Hence you are hereby directed to appear in person or through Advocate on the said date before the Hon'ble Court, at Tandur.

//By Order of the Court//

**Sd/- BALI SHIVA KUMAR**
ADVOCATE,
# No. 6-5-27/5, First Floor,
Bali Complex, Tandur, Vikarabad Dist.
Cell: 9440702086

**PUBLIC NOTICE**

It is hereby informed to all the General Public that my client's **SMT. KASUBAGULA YELLAMMA W/0. LATE. K. ANANTHAIAH,** Aged about: 52 yrs, Occ: Agriculture, R/o. H.No. 1-83, Yenkepally Village, Pudur Mandal, Vikarabad District. Pin: 501 101., and Others have filed the suit for Declaration and recovery of Possession against the defendants before the Hon'ble Junior Civil Judge, Vikarabad District at Parigi vide OS. No. 412/2022, my client's objection for issuance of registration and alienation of the agriculture land bearing Sy.No. 134, admeasuring Ac. 5-02 Gts, Situated at Yenkepally Village, Pudur Mandal, Vikarabad District, in favour of any Third Parties until the case is over.

**SUIT SCHEDULE PROPERTY**

All that the agricultural land bearing Sy.No. 134, admeasuring Ac.5-02 Gts, Situated at Yenkepally Village, Pudur Mandal, Vikarabad District, and bounded by: East: Road, West: Land of P. Parmaiah, North: Land of T. Balaiah, South: Track Road
Hence, this Public notice.

**Sd/- GUTTALA CHANDRA SHEKAR**
ADVOCATE
# Beside Bank of India, Hyderabad Road, Chevella, District Ranga Reddy-501503.T.S. Cell: 9849751314, 9849689075
Email: guttala.chandrashekar@gmail.com